పెద్దపల్లి కమాన్: ఓటు వేసినట్లు సిరా చూపిస్తున్న విద్యార్థిలు

ట్రినిటీలో మాక్ పోలింగ్

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 3 : ప్రజా స్వామ్య దేశంలో ఎన్నికల ప్రాముఖ్యతను తెలిపేందుకే మాక్ పోలింగ్‌ను నిర్వహిస్తు న్నట్లు ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఓటు హక్కు వినియో గించుకొని క్లాస్ లీడర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమ తా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మెహందీ పోటీలు..

పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలలో కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో మెహందీ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని ప్రత్యేక మైన ఆకృతుల్లో గోరింటాకు పెట్టుకున్నా రు. వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు సరిత, అశ్విని, నిర్మల పాల్గొన్నారు.

అధికారుల బదిలీలు

గోదావరిఖని, ఆగస్టు 3: సింగరేణి సంస్థలో భారీగా అధికారుల బదిలీలు జరి గాయి. సీనియారిటీ ఉన్న అధికారులకు పదోన్నతులు లభించాయి. పర్సనల్ విభాగంలో అత్యధికంగా 19మంది బదిలీ కాగా, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో 17మంది, ఎక్స్‌ప్లోరేషన్ విభాగంలో 8మంది , ఫారెస్టు విభా గంలో ఏడుగురు , ఈఅండ్ఎం విభా గంలో ముగ్గురు, ఎస్టేట్ విభాగంలో ఇద్దరు, మెడికల్ విభాగంలో ఒకరిని బది లీలు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరికి తోడుగా సింగరేణి సంస్థలో గతంలో ఎప్పుడు లేని విధంగా దాదాపు 200 మంది అధికారులను బదిలీలు చేసేందు కు ఏర్పాట్లు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌పై షీ టీమ్స్‌ను ఆశ్రయించాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 3: ఎవరైనా ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీని వాస్ ప్రకటనలో పేర్కొన్నారు. నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ ఉంటుందన్నారు. కమిషనరేట్ పరిధిలో రెండు షీ టీమ్స్ బృందాలు పనిచేస్తున్నా యని స్కూల్స్, కళాశాలలో, వివిధ ప్రదే శాల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, టీ సేఫ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలుప వరకట్నం చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సీపీ తెలిపారు. బాలికలపై ఆన్‌లైన్‌లో అసభ్యకర పోస్టు లు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడ సైబర్ షీటీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వివరించారు. మహి ళలు, బాలికలు షీ టీమ్ సేవలను ఉప యోగించుకోవాలన్నారు. రామగుండం పోలీసు కమిషనరేట్ షీటీమ్ 63039 23700ను విడుదల చేశారు.

ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలు సమర్పించాలి

సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

పెద్దపల్లి, ఆగస్టు3: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం హైదరాబాద్ సీసీ ఎల్ఏ కార్యాలయం నుంచి పెద్దపల్లి, రాజన్న సిరి సిల్ల, జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, మహబూ బాబాద్, ఆసిఫాబాద్, నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్, జనగామ,నిర్మల్,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారంపై సీసీ ఎల్ఏ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, హనుమానాయక్, తహసీల్దార్లు, అధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

షనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని తెలిపారు. నూతన చట్టం ముసాయిదా కింద సెక్షన్ 4 ప్రకారం కొత్త ఆర్వోఆర్ రికార్డ్ రూపక ల్పన, అందుబాటులో ఉన్న రికార్డు సవరణకు అవ కాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులు బాటు కల్పించిందని, సీసీఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సల హాలు సందేహాలు, అభిప్రాయాలను సీసీఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని సూచిం చారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించా లని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికా రులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు.

ధర్మారం : తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సిబ్బంది

తల్లిపాల వారోత్సవాలు

ధర్మారం, ఆగస్టు 3: కొత్తపల్లిలోని అంగ న్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారో త్సవాల కార్యక్రమం నిర్వహించారు. గర్భిణు లకు తల్లిపాల విశిష్టతనువివరించారు. కార్య క్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ బ్లాండీ నా, అంగన్‌వాడీ టీచర్లు బీ రేణుక,కె.మంగా రాణి,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవి,హెల్త్ సూపర్‌వైజర్ జయలలిత,జీపీ కారోబార్ రవి కిరణ్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సుంబిళ్లలో తల్లిపాల వారోత్సవాలు

రామగిరి, ఆగస్టు 3: మండలంలోని సుంబిళ్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, తల్లికి మొదటగా వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించా రు. పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు తప్ప కుండా తల్లి పాలే ఇవ్వాలన్నారు. కార్యక్రమం లో సూపర్‌వైజర్ పల్లె అనిత, సీతారామయ్య, ఏఎన్ఎంలు శోభరాజ్, స్వరూప, ఆశ వర్కర్లు లక్ష్మీ, రాజేశ్వరి, టీచర్లు తిరుపతమ్మ, విజ య, చంద్రకళ,అను, వసంత ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు3: ఇద్లాపూర్ , కిష్టంపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లి పాలవారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులకు సీమంతంతో పాటు, చిన్నారుల కు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, దేవేంద్ర, ఆయా త్రివేణి, ఉపాధ్యాయ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన కోలేటి

డీజీపీకి దేవుడి ప్రతిమ అందజేస్తున్న కోలేటి

గోదావరిఖని, ఆగస్టు 3:రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జితేందర్‌ను రాష్ట్ర పోలీసు హౌజిం గ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు శనివారం డీజీపీ కార్యాలయంలో కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఎమ్మార్పీఎస్ సంబురాలు

జ్యోతినగర్, ఆగస్టు 3: ఎస్సీలన వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శనివారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు స్వీట్ల పంపిణీ చేశారు. పటాకులు కాల్చి సంబురాలు చేసు కున్నారు. బీజేపీ మహిళా మోర్చా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సోమా రపు లావణ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించి, ప్రధాని మోదీ, మందకృష్ణ మాదిగ చిత్రప టాలకు పాలాభిషేకం నిర్వహించారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 3 : శాతవాహన యూనివర్సిటీ శుక్ర వారం ప్రకటించిన డిగ్రీ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ ఫలి తాల్లో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాల బీకామ్, బీఎస్సీ విద్యా ర్థులు సత్తా చాటినట్లు విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనో హర్‌రెడ్డి తెలిపారు. గుర్రం అక్షిత (9.59), రింషా అంజుమ్ (9.46), బీ స్వేశిక (9.27), సీహెచ్. మమత (9.26), నేహా అంజుమ్ (9.2), కే స్వాతి ప్రియ (9.04), కే సంజన (9.28), రుచిత (8.83), ఎం శరణ్య (8.26), ఆర్ అక్షయ (8.7), బీ రసజ్ఞ (8.54), కే అక్షయ (8.59),డీ శ్రీవాణి (8.29), అఖిల (8.53), అఫీఫా (8.46) సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి అభినందించారు.

గాయత్రీ డిగ్రీ కళాశాలలో..

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. పీ గాయత్రి (9.54), సుల్తానా (9.36), కూన పల్లవి (9.32), బీ శాలిని (9.29), ఆర్. కావ్య (9.23), పీ సంతోషిని (9.22), ఏ మేఘన (9.14), ఎన్. శృతిహాసిని (9.05), జీ పూజ (9.0), సమీనా (9.0)తో పాటు 121 మంది విద్యార్థులు 8.0 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులను శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రంలో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జఏ రవీందర్ అభినందించారు.

రేపటి నుంచి రామగుండంలో స్వచ్ఛదనం-పచ్చదనం

'వాక్ ఫర్ ఇన్నోవేషన్' ర్యాలీ

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 3 : తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఆధ్వర్యంలో ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్-2024 కార్యక్రమంపై శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు 'వాక్ ఫర్ ఇన్నోవేషన్' ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జీ రవీందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే సదయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 3: గర్రెపల్లి గ్రామానికి చెందిన విండో మాజీ చైర్మన్ వీరగోని రమేశ్ గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందగా బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్ వీరగోని సుజాత, మాజీ ఎంపీటీసీ పులి అనూష, బీఆర్ఎస్ నాయకులు అధ్యక్షుడు జెట్టి సంపత్, ఎండీ వహీద్, కుందేళ్ల శ్రీనివాస్, లంకదాసరి రంగ స్వామి, సూరంపల్లి సంపత్, ఆవుల కనుకరాజు, అలాగే గ్రామానికి చెందిన అంజమ్మ ఇటీవల మృతి చెందగా కుటంబ సభ్యులను పరామర్శించారు.

కనగర్తికి విద్యార్థులకు బంగారు పతకాలు

ఓదెల, ఆగస్టు3: జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కనగర్తి హైస్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఎన్‌టీపీసీ హైస్కూల్ లో శనివారం జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు అక్షయ్ కార్తీ, కొలిపాక అక్షర, ముద్దమల్ల అజయ్, అభినయ, వేల్పుల అక్షయ, శివ బంగారు పథకాలతో విజయ దుందుబి మోగించారు. ఈనెల 7న హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో స్టేడియం వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన డానికి అర్హత సాధించారు. ఒకే గ్రామం నుండి బంగారు పథకాలు సాదించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

సుల్తానాబాద్ ఆగస్టు 3: సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయ వాదులకు రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహా మండలి సభ్యుడు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్ శనివారం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్‌ను సన్మానిం చారు. సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరా ములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేశ్, న్యాయవాదులు పెగడ శ్యాం సుందర్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్, ఆకుల ప్రభాకర్ పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

జ్యోతినగర్, ఆగస్టు 3: ఎన్టీపీసీ పట్టణంలోని పీకే రామయ్య కాలనీలో శనివారం ఎన్టీపీసీ ఏఎస్ఐ రాయిజ్ సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఇక్కడ కానిస్టేబల్ అంజి, మల్లికార్జున్, అనిల్, కాలనీ యవకులు ఉన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్యాయత్నం

ముత్తారం, ఆగస్టు 3: భార్య కాపురానికి రావడం లేదని ముత్తారంలోని ఓ పాఠశాల ఆవరణలో భర్త ఆత్మహత్యకు యత్నించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముత్తారం గ్రామానికి చెందిన పెయ్యల శిరీషకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్లకు చెందిన సుంకరి బానయ్యతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో కొద్ది రోజులుగా విడివిడిగా ఉంటు న్నారు. శిరీష మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తుంది. శనివారం ఉదయం బానయ్య మద్యం మత్తులో పాఠశాల మెయిన్ గేట్ లో ఉపాధ్యాయులు వెళ్లే ఓ చిన్న గేట్ తీసి వాచ్ మెన్ అక్కడే ఓ పనిమీద ఉండడంతో కళ్లు గప్పి పాఠశాల ఆవరణలోకి వెళ్లిన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన పాఠశాల సిబ్బంది 108లో పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీం నగర్‌కు తరలించారు. ప్రస్తుతం బాణయ్య ఆరోగ్యం క్షేమంగా ఉన్నట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో పెద్దల సమక్షంలో వీరిరువురికి పంచాయితీలు నిర్వహించారు. భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రశాంతంగా ఉండే పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడంతో ఒక్కపారిగా షాక్ తిన్నారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు ఎస్ఓ కమల తెలిపారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చర్యలు

మంథని, ఆగస్టు 3: సోషల్ మీడియాలో ప్రజల మనోభావా లు దెబ్బతీసేలా, గొడవలకు దారి తీసే విధంగా ఎవరైనా పోస్టులు పెడితే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని మంథని సీఐ బీ రాజు హెచ్చరించారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్లతో మంథని సీఐ తన కార్యాలయంలో శనివారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా చాలా కీలకంగా మారిందన్నారు. అలాంటి సోషల్ మీడియాను మంచికి ఉపయోగించాలి కానీ, అల్లర్లు, ఘర్షణలు జరిగే విధంగా చేయవద్దన్నారు. ఎవరైనా సోషల్ మీడియా గ్రూపులో అనుచితమైన పోస్టులు పెడితే వారిని వెంటనే ఆ సోషల్ మీడియా గ్రూపు నుంచి తొలగించడంతో పాటు వారి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలన్నారు. సోషల్ మీడియా గ్రూపుల్లో అనుచితమైన, అసభ్యకరమైన పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప ్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All
TO-LET
★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217
PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656
RENT / LEASE
★అల్లుగూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218
RENT / LEASE
★అల్లుగూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

డీసీహెచ్ఎస్‌గా కొండా శ్రీధర్

పెద్దపల్లి, ఆగస్టు3: పెద్దపల్లి ప్రధాన వైద్యశాల డీసీహెచ్ఎస్‌గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ కొండా శ్రీధర్ శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఇక్కడ డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, డాక్టర్ ఆర్ రమాకాంత్ ఉన్నారు.

కార్యవర్గం

జూలపల్లి, ఆగస్టు 3 : పెద్దాపూర్‌లోని శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం ఆవరణలో ఎలక్ట్రికల్, ప్లంబర్, వైండర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గొడిశెల రాంచంద్రం, ఉపాధ్యక్షుడిగా ముమ్మాడి రవి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అంకూస్, సహాయ కార్యదర్శిగా మల్లారపు శంకర్, సలహా కార్యదర్శిగా గడ్డం కమలా కర్, కోశాధికారిగా నల్లాల సంపత్, ప్రచార కార్యదర్శిగా మల్లారపు కిశోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా చిప్ప సత్య నారాయణ, మానుమండ్ల నాంపెల్లి, గడ్డం ఆంజనేయులు, నాగుల అరుణ్‌కుమార్, కనపర్తి రాజేశంను నియమించారు.

విద్యార్థి సంఘాల ధర్నా

పెద్దపల్లి టౌన్. ఆగస్టు 3: జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని, ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవు తున్నారని ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘా ల నాయకులు శనివారం ధర్నా చేశారు. వసతి గృహ భవనంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ వార్డెన్ డ్యూటీలో ఉండడంలేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించడంతోపాటు నూతన భవ నం నిర్మాణం అయ్యే వరకు మరో భవనంలోకి విద్యార్థులను తరలించాలని డిమాండ్ చేశారు. నాయకులు జిల్లేల ప్రశాంత్, కల్లెపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, సురేశ్, నవీన్, సిద్ధార్థ్, రాజు, రామ్, చరణ్, రోహిత్, నితిన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

కార్యదర్శిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు

జూలపల్లి, ఆగస్టు 3: కుమ్మరికుంట జీపీ కార్యదర్శి అంజలీధర్ బదిలీపై వెళ్లగా పాత పంచాయతీ పాలక వర్గంతోపాటు, గ్రామస్తులు శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, మాజీ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం కార్యదర్శిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇక్కడ గ్రామ ప్రత్యేకాధికారి అజారొద్దీన్, మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, కార్యదర్శి సింగిరెడ్డి మోహన్, కొత్త మల్లేశం, కొత్త మధు, కుంట రాజేశ్వర్‌రెడ్డి, ఓరుగంటి రవీందర్‌రావు, శాతళ్ల కాంతయ్య, ఈర్ల స్వామి, ఎఫ్ఏ అజేయ్, తమ్మ మధుసూదన్, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం శిబిరాలు నిర్వహించాలి

గోదావరిఖని, ఆగస్టు 3: సింగరేణి యాజమాన్యం రామ గుండం రీజియన్ పరిధి 1,2,3 ఏరియాల్లో రక్తదానం శిబిరాలు నిర్వహించాలని మంచిర్యాల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ సింగరేణి సీఎండీ బలరామ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ లో వినతిపత్రం అందజేసి విన్నపించారు. రీజియన్‌లోని అన్ని గనుల విభాగాలతో పాటు వృత్తి శిక్షణ పొందుతున్న వారికి రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో 800మంది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జనరల్ దవాఖాపలో వైద్యం పొంతుతున్న గర్భిణులు, డయాలసిస్ పేషెంట్లకు రోడ్డు ప్రమాదాల భారీ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి ఉచితంగా రక్తదానం చేయ్యనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెల తలసేమియా సికిల్ సెల్ పిల్లలకు 1000 రక్తపు ప్యాకెట్లు అవసరం ఉంటుందని ఆయన వివరించారు. ఇక్కడ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్‌కుమార్ ఉన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములు కావాలి

కోల్‌సిటీ, ఆగస్టు 3: ఈనెల 5 నుంచి 9 వరకు ప్రభుత్వం చేప డుతున్న స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ కోరారు. శని వారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికా రులు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్య క్రమం అమలు చేయడానికి ఐదు రోజుల పాటు కార్యచరణ ప్రణా ళిక వివరించారు.నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు, సూపరింటెం డెంట్ మనోహర్,ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరు మధుకర్ పాల్గొన్నారు.

పెద్దపల్లి, ఆగస్టు3: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహ ణపై మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, ఓబీలతో బల్దియా కమిషనర్ ఆకుల వెంకటేశ్ సమావేశమయ్యారు. ఈనెల 5న పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని సూచించారు. మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, టీపీవో శ్రీహరి, టీసీఎస్ వినయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేంద